


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 21 ఏప్రిల్ 2025 పేజీలు 9

## అక్రమ నిర్మాణాలకు బిఆర్ఎస్ అండ

**అంబర్ నగర్‌లో అక్రమ నిర్మాణాల ఫిర్యాదులపై వెళ్లిన అధికారులను రావద్దని హుకుం జారీ చేస్తున్న స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, అంబర్ నగర్‌లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుంది. స్థానిక బీఆర్ఎస్ షాడో నాయకుల అండ దండలతో అక్రమ నిర్మాణాలు, ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఫిర్యాదులపై అంబర్ నగర్ లో వెళితే స్థానిక సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు అధికారులను సైతం ఇటుపక్క రావద్దని ఎవరన్నా వస్తే ఎమ్మెల్యే ఆఫీస్ నుండి అధికారులకు ఫోన్లు చేయిస్తూ బెదిరిస్తున్నారని ఒక అధికారులు చెప్పడం గమనార్హం. అదే నాయకుడు ముందే నిర్మాణదారుల వద్దకు మిగతా 2లో



## అభివృద్ధికి అండ

**సిసి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ దేవభూమి నగర్ కాలనీ వాసుల విన్నపం మేరకు 36 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం ఆయా కాలనీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం దేవభూమి నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కాలనీ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేవభూమి నగర్ కాలనీ అభివృద్ధికి, కాలనీ భవనం నిర్మాణానికి గత 7 సంవత్సరాల క్రితం తను స్థలం ఇచ్చానని గుర్తుచేశారు. ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నాడని, అలాంటి వారికి ప్రజలు బుద్ధిచెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా పాలన, ప్రజా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చౌదరిగారి బుచ్చిరెడ్డి, అధ్యక్షులు బిక్షపతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్, జనరల్ సెక్రటరీ రాజేష్, నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పార్వతిషం, రజనీకాంత్, రామిరెడ్డి, నాగరాజు, నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్యం




మాదాపూర్,మేజర్ న్యూస్ : శ్రీ నారాయణి నాట్యాలాయ 13వ వార్షిక వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహించిన వేడుకల్లో కళాకారుల భరతనాట్య నృత్య ప్రదర్శనలు అధ్యంతం పట్టుకున్నాయి. నారాయణ నాట్యాలయ వ్యవస్థాపకులు, భరతనాట్య గురువు సంతోష కుమార్ తమాంగ్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి . ప్రదర్శనల్లో పుష్పాంజలి, విఘ్నేశం అలరివు, శబ్దం, పదవర్ణం, నటనం ఆదినార్ , నంది చౌల్. క్షేత్రయ్య పదం, తిల్లాన అంశాలను వీరింద, శాన్వి, సహస్ర, అంకిత, సోమా, ఉర్విజ, ఐశ్వర్య, ఇషితా, మోహన, రుచిత, హరిణి, భావనలు ప్రదర్శించి మెప్పించారు. అనంతరం కళాకారులందరికీ జ్ఞాపికలతో సత్కరించారు.

## చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ సాధకుడు. రాష్ట్రం కోసం రాజకీయ పార్టీని స్థాపించి రాజకీయం ద్వారానే తెలంగాణ సాధ్యమని ఆచరణలో నిరూపించిన కార్యదక్షుడు మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ అని, అయన ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఎర్రబెల్లి సతీష్ రావు కోరారు. కూకట్పల్లి మాధవరం కృష్ణ రావు, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజుల ఆదేశాల మేరకు ఆదివారం 124 డివిజన్ లోని పీ.జే.ఆర్ నగర్ కాలనీలో చలో వరంగల్ నినాదంతో ఈ నెల 27న కే.సీ.ఆర్ అధ్యక్షతన జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రజలంతా తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, గణిత, ఎండి రెహాన, కవిత, లక్ష్మి, లలితా, జ్యోతి, మంజుల, ధన లక్ష్మి, వినోద్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానజ్యోతి సమారంభకోత్సవం ఎకచో 7.0హెచ్







నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్లోని వివిఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఆదివారం ఎక్చో 7.0ఎచ్ పేరిట అంత్రప్రెనార్షిప్ ఫెస్ట్ జరిగింది. రెండు రోజుల పాటు సాగిన ఈ వేడుక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జర్మన్ వర్సిటీ ఫర్ అడ్వాన్స్డ్ స్టడీస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ వంగపండు, ది ఫ్యాక్టర్-వై వ్యవస్థాపక సిఇఓ ఫిలిప్ ఆస్మస్ స్విట్జర్లాండ్ నుంచి అంతర్జాల వేదికగానూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ వంగపండు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థులకు జర్మనీలోని పరిశ్రమల్లోనూ విశ్వవిద్యాలయాల్లోనూ లఘుశిక్షణా కార్యక్రమాలు, అభినివేశ కార్యక్రమాలు వంటి వాటిలో స్వయంగా పాల్గొని అనుభవపూర్వకమైన విద్య నేరుగా లభించే అవకాశాలుంటాయని, తద్వారా అభ్యాసం ద్వారా మాత్రమే కాక ప్రపంచంలోని అత్యాధునిక సాంకేతికత గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతు ందని వివరించారు.

ఫిలిప్ ఆస్మస్ ప్రసంగిస్తూ నవకల్పనలకు వాణిజ్యత, ఆర్థికవిలువ ముఖ్యమని, ది ఫ్యాక్టర్-వై సంస్థ పరిశోధన ద్వారానూ, అంకురసంస్థల ద్వారానూ సృష్టించిన నవకల్పనలకు వ్యాపారీకరణలో సహకారమందించి సమారంభకు లు సాధికారత సాధించటానికి అంతర్జాతీయ విపణిలో అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఏడవ విడతగా చేస్తున్న ఎక్చో వేడుక గత నాలుగేళ్ళుగా హైబ్రిడ్ పద్ధతిలో సాగుతున్నదని, విజ్ఞానజ్యోతి సంస్థ సహకారం, బివిఎన్ఆర్ విజెఐఈటీ పాలకవర్గ సహకారంతో పాటు ఈ సంవత్సరం విజెఐఎం కూడా పాలు పంచుకోనుందని నిర్వాహకులు, విజె హబ్ మేనేజర్ డా. చక్రవర్తుల కిరణ్ తెలిపారు. విద్యార్థుల ఆవిష్కరణలకి కళాశాలలో ఉన్న సహకారవ్యవస్థ గురించి శ్రీ కృష్ణప్రసాద్ వివరిసూ విద్యారులు అవకాశాలను అందివుచ్చుకో వాలని ప్రోత్సహించారు. విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షులు దగ్గుబాటి సురేశ్ మాట్లాడుతూ విద్యార్థులు అనుసృష్టిజన, నవకల్పన పట్ల అవగాహన, అభినివేశం కల్పించుకుని తమ చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించటానికి సాంకేతికత సహాయంతో మార్గాలను వెదికి కొత్త కొత్త మార్గాలను వెదకాలని, విజ్ఞానజ్యోతి సంస్థల విద్యార్థులకు తగిన సహాయసహకారాలు ఎప్పుడూ అందుతాయని తెలిపారు. విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే సాంకేతికవిద్య మాత్రమే సరిపోదని సాంకేతికతా ఫలాలు, పరిశోధన నుంచి వచ్చిన పరిష్కారాలను వ్యాపారీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. కళాశాల సంచాలకులు ఆచార్య డా. బి. చెన్నకేశవరావు మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణను అభివృద్ధి చేయబూనిన ప్రతి విద్యార్థికీ రూ. 5 లక్షల చొప్పున మూలధనాన్ని పెట్టుబడిగా పెట్టడానికి విజ్ఞానజ్యోతి సిద్ధంగా ఉందని చెప్పారు. విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సంస్థ సంచాలకులు ఆచార్య డా. భరత్ భూషణ్ సింగ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు, మేనేజ్మెంట్ విద్యార్థులు కలిసి అభివృద్ధి చేస్తే అంకురసంస్థల మనుగడ, ఆవిష్కరణల లభ్యత సాధ్యమని, ఎన్.ఆర్ విజెఐటితో ఈ సంవత్సరం నుంచి విజెఐఎం కూడా భాగమై ఎక్చో అన్న ఈ వేడుకని విజ్ఞానజ్యోతి అంత్రప్రెనార్షిప్ ఫెస్ట్ జరపడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఆ దేవదేవుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం శ్రీనివాస నగర్ కాలనీలోని శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భూనీలా మేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాఘవేంద్రరావు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను శాలువాతో సత్కరించి వారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, ఫణి, సత్య ప్రసాద్, ప్రసాద్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఏవి రావు, ఆది, సురేష్, బాలాజీ, రవి, శ్రీరామ్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, సునీల్, గూడూరు మురళీకృష్ణ, అల్లాడి మహేష్, బాలకృష్ణ, రఘు, సురేష్, ప్రశాంత్ రెడ్డి, మహిపాల్, నర్సింగ్ రావు, రమణ బాబు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు బిఆర్ఎస్ అండ

**మొదటి పేజీ తరువాయి :** వెళ్లి అన్ని నేనే దగ్గరనుండి చూసుకుం టానని వద్దకు వెళ్లి అన్ని నేనే దగ్గరుండి చూసుకుంటానని వారి దగ్గర డబ్బులు వసూలు చేసుకొని ఎవరన్నా వస్తే ఎమ్మెల్యే పేరు, లేకపోతె వాళ్ళ సంబంధీకుల పేర్లు చెప్పి పబ్బం గడుపుతున్నారని స్థానికులు చెపుతున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు అంబర్ నగర్ లో అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బోహ్రా కమ్యూనిటీ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తిరుమల్గిరిలోని ఎం.ఎస్.బి. ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్లో ఆల్ మదర్సా తుస్ సైఫియా తుల్ బుర్హానియా ఇస్లామిక్ ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆదివారం బోహ్రా కమ్యూనిటీ తరఫున క్వాలిటీ ఏడ్యుకేషన్ ,రూట్ వాల్యూ ట్రేడిషన్,కమ్యూనిటీ ఇన్వాల్మెంట్ ప్లే ఏ కీ రూల్ ఇన్ సస్టైనింగ్ అండ్ ఇన్రిచింగ్ ద స్కూల్స్ డెవలప్మెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ పాల్గొని విద్యార్థినులకు తగిన అవగాహన కల్పించారు. ప్రధానంగా సైబర్ సెక్యూరిటీ,డ్రగ్ అబూస్, అండ్ ఏమర్జన్సీ రెస్పాన్స్ ప్రిపెరెడ్నెస్ అనే అశంపై ఆమె ప్రత్యేకంగా ప్రసంగించారు.




సంస్మరణ సభ :ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు అచార్య లక్షణ మూర్తి మంగర జాషువా సాంధ్య శ్రీ – సాహితీ మూర్తుల సంస్మరణ సభ రవీంద్ర భారతిలో జరిగింది.కవి సంధ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆచార్య దామోదరాచారి పాల్గొన్నారు.
**: రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# ఘనంగా..భట్టు భాగ్యారాణి జన్మదిన వేడుక




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దళిత బహు జన మహిళ సేవా సంఘం వ్యవస్థాపక అధ్య క్షురాలు, కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ మహిళ అధ్యక్షురాలు భట్టు భాగ్యారాణి మాదిగ తన జన్మదిన వేడుకను ఆదివారం ఘనంగా జరువుకున్నారు. మౌలాలి భరత్ నగర్ లోని తన కార్యాలయంలో దళిత బహుజన మహిళ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ జాన్ బీ ఆధ్వర్యంలో భాగ్యా రాణి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు శ్రేయోభి లాషులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆమెను కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించి, హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ ఆమె కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకను ఘనంగా జరువుకున్నారు. ఈ కార్యక్రమంలో జాన్సీ, సునీత, పద్మ, షమీమ్, రషీద్,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు




# నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కస్టమర్లకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని హోటల్ వర్ష గ్రాండ్ నిర్వహకులకు తెలియజేశారు. హోటల్ వర్ష గ్రాండ్ దినదినాభివృద్ధి చెందాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ వర్ష గ్రాండ్ ప్రారంభోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేష్, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
JUNIOR CIVIL JUDGE RANGA
REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S. NO. 246 of 2025
Between:
1). PVVN Shankar Rao & another ....Plaintiffs
A N D
(1). Koshika Srinivas
(2). All Concerned .... Defendants
To, All Concerned D-2
Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Sir Late Patoju Sangameshwar Rao, who died on 24-05-2014 and further declare that the Plaintiffs are the owners and possessor of the suit Schedule Property plot bearing No. 57, admeasuring 202 Sq yards, in Sy No. 111, situated at Koheda Revenue Village & Gramapanchayat, (Formerly Hayathnagar Revenue Mandal) Abdullapurmet Revenue Mandal, under Turkayamjal Municipality, Ranga Reddy District, bounded by North: Plot No. 56; South: Plot No. 58; East: 30' Wide Road; West: Plot No. 50; hereinafter referred being legal heirs and successors of the Sir Late Patoju Sangameshwar Rao, against the defendant No.2 and the above case is posted on 06-05-2025 for your appearance.
That if any person or persons having any objections, claims, they may appear before the Hon'ble Junior Civil Judge, R.R.Dist, at Hayathnagar on 06-05-2025 at 1.0-30 am, either in persons or through an advocate, falling which the matter will be decided on merits.
//BY ORDERS OF THE HON'BLE COURT//
K. Koteshwar Reddy Advocate
Plot No. 33, Sy No. 25, Veera
Hanuman Nagar Colony, Koheda
Village, Abdullapurmet Mandal,
R.R. District, Cell: 9849173202

# ఉప్పర్ గూడలో "జై బాపూ... జై భీమ్...జై సంవిధాన్ యాత్ర"

## సన్న బియ్యం పథకం అమలు : పేదలకు వరం: కార్పొరేటర్ ప్రేమ్ కుమార్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రను తిప్పి కొట్టాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పర్ గూడ – సంజయ్ గాంధీనగర్ లో నిర్వహించిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ఆయనను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చి న పిలుపు మేరకు జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ యాత్ర కొనసాగిస్తూ ప్రజలకు రాజ్యాంగ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రజాపాలన విజయవంతంగా కొన సాగుతుందన్నారు. పేదలకు ఆరోగ్యకరమైన ఆహారం అందాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం విజయవంతంగా అమలు చేస్తుందని తెలి పారు. ఈ పథకం పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందన్నారు. అదే విధం గా రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగు లకు ఓ వరమన్నారు. అర్హులందరికీ ఇందిర మ్మ ఇళ్లు, రేషన్ కాకార్డులు అందేలా కాంగ్రెస్
ప్రభుత్వం కృషి చేస్తుందని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీ కే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, నోరి సత్యమూర్తి, సత్యనారాయణ, సంపత్ రావు,ఎంజీకే నయూమ్ ఖాన్, మాసీద్, అబ్దుల్, అరుణ్, రాహుల్, మౌసిన్, బ్రమ్మ య్య, పద్మ,నవీన్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్ గూడ చౌరస్తాలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు 75 వ జన్మదిన వేడుకను ఆదివారం మల్కా జిగిరిలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వ హించారు. సఫిల్ గూడ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్ళు తమ పార్టీ అధినేత, అభిమాన నేత,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం కోఆర్డినేటర్లు కరణం గోపి, వగ్గు చంద్రశేఖర్ రావు, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, నాయకులు బిగుళ్ల శ్రీనివాస్,గొల్లగూడ శ్రీనివాస్, సుందర్, మధు, నర్సమ్మ, రమేష్, ఈశ్వర్, అచ్యుతచారి, సుమన్ బాబు, భాస్కరచారి, వెంకటేష్ గౌడ్, సుబ్బారావు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## -దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉక్కుల అశోక్ మాట్లాడుతూ...ఈ ఉత్సవాలను ప్రతి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో మే 9 వ తేదీన ఉదయం ఘనంగా నిర్వహించాలని ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనకై అభినవ అంబేద్కర్, మహాజన నేత మందకృష్ణ మాదిగ గత 30సంవత్సరాలుగా నిరంతరం అలుపెరుగని పోరాటం చేసి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టభద్దత సాధించారన్నారు. ఈ వేడుకను డప్పులతో ప్రతి గ్రామ గ్రామ నా, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో మే 9 వ తేదీన ఉదయం ఎస్సి వర్గీకరణ విజయసారధి మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి, పూల, పాలాభిషేకం తో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక (, ఎమ్మార్పీఎస్ ,ఎమ్మెస్పీ మరియు అనుబంధ సంఘాల నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల ఇంచార్జ్, నియోజకవర్గ, మండల, గ్రామ కేంద్రాల్లో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేలా భాద్యత తీసుకువాలని విజ్ఞప్తి చేశారు.ప్రతీ గ్రామంలో దళిత చైతన్య వేదిక , ఎం ఆర్ పి ఎస్ జెండాలు, డప్పులతో అభినవ అంబేద్కర్, మహాజన నేత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పూలలతో,పాలభిషేకలతో ఘనంగా నిర్వహించాలని అన్నారు.



# పద్య నాటక ప్రదర్శన..



రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రభుత్వ, చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యం తో, టి. బి.ఆర్. ఆర్ట్స్ క్రియేషన్స్ హైదరాబాద్ వారి ప్రధమ వార్షికోత్సవ వేడుక, భా రత్ వికాస్ పరిషత్, కూకట్పల్లి నందు కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ రాయబారం పౌరాణిక పద్యనాటకం ప్రదర్శించారు. ఒకటవ కృష్ణునిగా చి. చింతలపాటి రాజన్య లక్ష్మి, అర్జునుడుగా డా. చింతలపాటి శూలపాణి, దుర్యోధనుడుగా చిట్టి బాలనాగేశ్వరరావు గారు నటించగా రెండవ కృష్ణుడుగా అధ్యక్షులు, టి బి ఆర్ ఆర్ట్స్. . బాబురాజు నటించగా, దుర్యోధనుడుగా పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, కర్ణుడుగా ఎస్. ఇ. ఎస్. చౌదరి, వికర్ణుడుగా తులసీ కృష్ణ, అశ్వాద్ధామగా.. డా. సి. హెచ్. శూలపాణి, విదురుడు గా ఓలేటి శ్రీనివాసాచార్యులు, ధృతారాష్ట్రునిగా. వి.సూర్యప్రకాష్,భీష్ముడు గా శ్రీ.వి. ఎల్. నర్సింగ రావు, ద్రోనునిగా శ్రీ ఎమ్. రామ్మోహన రావు నటించిన ఈ నాటకానికి సంగీత నిర్వహణ డా. నామా చంద్రబాబు నాయుడు కాగా, ముఖ్య అతిధులుగా సత్కళాభారతి సత్యన్నారాయణ, కుందుర్తి వెంకట కృష్ణ హాజరయ్యారు. ఈ నాటకానికి ఆహార్యం . పరమేశ్వర్.. నిర్వహణ.. టి. ఎమ్. చక్రవర్తి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ లో జరగనున్న స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం హైదరాబాదులో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలకమని చెప్పారు. పౌరుడిగా ఓటు వేయాల్సిన బాధ్యత ఓటు హక్కు వున్న వారిపై ఉందని తెలిపారు. ప్రతి ఓటు విలువైనదని దానిని వినియోగించుకోవాల న్నారు. స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికలలో మంచి అభ్యర్థులను ఎన్నుకుని చట్టసభలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, మేఖల శ్రీహరి, శంకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నాగదేవత ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఏకాంత్ గౌడ్, విద్య కల్పన గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ చైతన్య నగర్ లో శ్రీ శ్రీ శ్రీ నాగదేవత అమ్మ ఆలయ వార్షికోత్సవ%శీ% సందర్భంగా ఆలయాకమిటి ఆహ్వానం మేరకు నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ లు అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో చైతన్య నగర్ కాలనీ వాసులు నర్సయ్య, బస్తి వాసులు, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నాగమణి, మహిళా కాంగ్రెస్ సెక్రటరీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన మాడ్యులస్ విద్యార్థులు

సోమాజిగూడ/మేజర్ న్యూస్:జేఈఈ మెయిన్స ర్యాంకింగ్‌లో మాడ్యులస్ విద్యాసంస్థ విద్యార్థులు సత్తా చాటారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీ స్థాయిలో షార్ట్‌టర్మ్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థులలో టాప్%–%100లో అయిదు మంది, టాప్ 200 లో పది మంది వరకు విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. అధ్యాపకుల నైపుణ్యంతో పాటు మాడ్యులస్ సంస్థ బోధనా పద్ధతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

సూర్య
సోమవారం
21 ఏప్రిల్ 2025

# కొమరగోని శంకర్ గౌడ్ సేవలు అమోఘం

- సేవారంగంలో ఆయనకు ఆయనే సాటి ఎవరూ లేరు పోటి
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన శంకరన్న: మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి
- నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించి పనిచేశారు
- మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్
- కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిస్వార్థంగా సేవలు
- సేవారంగంలో సైతం సేవలందించిన కొమరగోని శంకర్ గౌడ్















హైదరాబాద్, మేజర్ న్యూస్: రాజకీయాలంటే రాజకీయాలు కాదని సేవా తత్వరతే నిజమైన రాజకీయాలని సేవలందించిన కొమరగోని శంకర్ గౌడ్ సేవలు అమోఘం అని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీనియర్ నాయకులు కొమరగోని శంకర్ గౌడ్ పెద్దకర్మ ఖాజాగూడలోని ఆయన స్వగృహం ప్రాంగణంలో జరిగింది. కొమరగోని శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం టిపీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించిన కొమరగోని శంకర్ గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొమరగోని శంకర్ గౌడ్ కీలక భూమిక పోషించారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉద్యమకారులు, కుటుంబ సభ్యులు కొమరగోని శంకర్ గౌడ్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ కుల మతాలకు ప్రాంతాలకు పార్టీలకతీతంగా నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కొమరగోని శంకర్ గౌడ్ నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేశారని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి తో పాటు నిరంతరం సమాజ హితం కోసం పరితపించాలని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసినప్పుడే బందా విశ్వేశ్వరరావుకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. కరోనా కష్టకాలంలో పేదల పక్షాన సేవలందించిన గొప్ప మహోన్నత మానవతా మూర్తి కొమరగోని శంకర్ గౌడ్ అని అన్నారు. కొమర గోని శంకర్ గౌడ్ పెద్దకర్మ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి ధూంధాం కార్యక్రమంలో ఆయన సమాజానికి అందించిన సేవలు గురించి అద్భుతంగా పాటలు పాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కాంగ్రెస్ నాయకులు కపిల్ రాజ్, చలపతి రావు, టిఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, కొమర గోని శంకర్ గౌడ్ కుమారులు కే వెంకటేష్ గౌడ్, కే సురేష్ గౌడ్, కే గణేష్ గౌడ్, కే శ్రీనివాస్ గౌడ్, కోడళ్ళు మాధవి, రజిని, రాధిక, సుచిత్ర, భాను, సౌమ్య, కుమార్తెలు వై హేమలత, ఐ రమ్య, కే సుజాత, డి వరలక్ష్మి, అల్లుళ్లు కిషోర్ గౌడ్, తులసి దాస్ గౌడ్, రాము గౌడ్, శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి రంగరావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని చైతన్య నగర్ లో ఆదివారం ఘనంగా నాగదేవత దేవాలయం 9వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, స్థానిక భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నాగదేవత అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగదేవత దేవాలయం కమిటీ మెంబర్లు నరసయ్య, బాలరాజు, నరసింహస్వామి, మాచ సత్యనారాయణ, యాదగిరి, కృష్ణంరాజు, హెచ్ సత్యనారాయణ, అనిల్ కుమార్, మల్లేష్, బాలకృష్ణ, శ్రావణ్ కుమార్, నవీన్ చారి, రమేష్, జి అనిల్, శ్యామ్, శ్రీను, సాయి, కౌశిక్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## 124వ జ్ఞానమాల



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమం ఈ ఆదివారంతో 124వ వారానికి చేరింది. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్ లో తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యం లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు విగ్రహ దాత బోడ నరసింహ, జయ ఈశ్వర్, గిరిజన నాయకుడు నంద నాయక్, ఏదుల నరసింహ, గుడేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పాత్రికేయులకు సన్మానం





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి మరియు శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా దిల్సుఖ్నగర్లోని ప్రాచీన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆలయానికి సంబంధించిన విశేష కార్యక్రమాలను మీడియా సంస్థలు విస్తృతంగా ప్రచారం చేయడంతో, భక్తులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో, మీడియా ప్రతినిధుల సేవలను గుర్తించి, దేవస్థానం బోర్డు వారు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో, పాత్రికేయులకు శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు, ప్రత్యేక భోజన విందును కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కళ్యాణి, ప్రెస్ ప్రతినిధి కాటేపల్లి ఎల్లేష్ పాల్గొన్నారు. పాత్రికేయుల సహకారం కారణంగానే ఆలయ విశేషాలు ప్రజలకు చేరాయని ఈవో కళ్యాణి అన్నారు. అలాగే ఎల్లేష్ ని ఆమె ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## అవంతిక కన్‌స్ట్రక్షన్ ఇగ్నైట్ కళశాల

### తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా 5కె, 10కె రన్ ..







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అవంతిక కన్స్ట్రక్షన్ ఇగ్నైట్ కళశాల వారు సంయుక్తంగా తెలంగాణ రన్నర్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం 5కే, 10కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు లతో కలిసి జెండా ఊపి రన్ను ప్రారంభించారు. ఉదయం నిర్వహించిన 5కే, 10కే రన్ లో యువతీ యువకులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలని కోరారు. అనంతరం 5కె, 10కె రన్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ఎమ్మెల్యే గాంధీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవంతిక కన్స్ట్రక్షన్ అధినేత, శ్రీనివాస్ రెడ్డి, ఇగ్నైట్ కళాశాల చైర్మన్ రమేష్ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకారులను మరింత ప్రోత్సహించాలి : ప్రియాంక ఆనంద్ చిలక



## కళింగలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన షురూ





హైదరాబాద్, మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ 2025 (మిసెస్ కేటగిరీ – విజేత) ప్రియాంక ఆనంద్ చిలక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతిలో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ప్రియాంక ఆనంద్ చిలక అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 27వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# భరత్ నగర్‌లో ' జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ యాత్ర

**- పేదలకీ సన్నబియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్ దే : ఎంఎ ఫహీం**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేశంలో ఎక్క డా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్ర మే తెల్లరేషన్ కార్డులున్న పేదలు అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రె స్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మ న్ ఎం ఎ ఫహీం అన్నారు. శనివారం రాత్రి మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో భరత్ నగర్ లో ' జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్' కార్యక్ర మం నిర్వహించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హజరైన ఆయన ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృ ద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించా రు. ముఖ్యంగా సన్నబియ్యం పంపిణీ, బీసీ రిజర్వేషన్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు జరుగు తున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో గత పది సంవత్సరాల్లో లేని కొత్త రేషన్ కార్డులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా, దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన వారికి మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షు డు వెంకటేష్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి కే శ్రీనివాస్, 138 డివిజన్ కోఆర్డినేటర్ మోహన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీ ద్, ఫరూక్, వెంకటేష్, మంద భాస్కర్, చందు, ,శివాజీ, సలీం, ఇంతియాజ్, నర్సింహా, పాండురంగం, మహిళ అధ్యక్షురాలు భాగ్య రాణి, సీనియర్ నాయకురాళ్ళు మైముదా బేగం, షేక్ జాన్ బీ, సునీత, పద్మ, చారీ, ప్రేమ్, షకీల్, సలీం, మల్లేష్, అంజన్న, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, శ్యామ్, సురేష్, సాయి, హరీష్, నాని, భరత్, అరవిం ద్, శంకర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, కుల సంఘ నాయకులు, ఉప్పర సంఘం, అంబే ద్కర్ సంఘం నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమస్త మానవాళి కొరకు రక్తాన్ని చిందించిన ప్రభువు ఏసు క్రీస్తు

## తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సర్వలోక రక్షణ నిమిత్తమై ఈ లోకానికి మానవ రూపంగా వచ్చి ఏ పాపం లేని పరిశుద్ధుడిగా జీవించి సమస్త మానవాళి కొరకు తన రక్తాన్ని చిందించి సర్వలోకానికి విముక్తి కలుగ చేయటానికి గుడ్ ఫ్రైడే దినమున తన ప్రాణాన్ని ప్రజల కొరకు సమర్పించి ప్రభువు యేసుక్రీస్తు అని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జీలకర రవికుమార్ అన్నారు . తిరిగి మూడవ దినమనగా ఆదివారము పునర్ధానుడై మరణాన్ని జయించి లోకాన్ని జయించి తిరిగి లేచిన ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకమునకు వెలుగై ఉన్నాడని చెప్పారు. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని బేతేలు ప్రార్థన మందిరంనకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు .. లోకమునకు వెలుగై ఉన్న ప్రభువైన ఏసుక్రీస్తు నిజమైన రక్షకుడని ఆయన యందు విశ్వాసముంచిన ప్రతివారు రక్షింపబడుతురని ఆయన తెలియజేశారు అదేమనగా యేసు ప్రభువును మృతుల నుండి లేపనని సర్వలోకము విశ్వసించిన ఎడల రక్షింపబడుదురని ఆయన తెలియజేశారు ఈస్టర్ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల వైపు చూడాలని క్రైస్తవులను కూడా ఆదుకోవాలని కోరారు. వారికి రావలసిన సంక్షేమం ఫలాలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సులేమాన్ ,థామస్, జాన్సన్, మహేష్, తిమోతి విశాల్, ప్రీతి, స్వప్న ,శ్యామల తదితరులు పాల్గొన్నారు

# కథా ప్రపంచం ఆవిష్కరణ..



రవీంద్రభారతి మేజర్ న్యూస్ : శ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారక వార్షిక సాహితీ పురస్కార మహోత్సవం 2024 – సభ రవీంద్రనాథ్ భారతిలో జరిగింది. కథా ప్రపంచం 2024 19గెలుపొందిన కథల సంపుటిని ఆవిష్కరించారు.మలిశెట్టి సీతారామ్ తెలుగు ఉపాధ్యాయుడు రచయిత (ఏలూరు జిల్లా).అధ్యయనం భాష సాధన తో కథలు రాయాలని జన జీవన స్రవంతిలో ఉంటూ జీవితాన్ని ప్రేమిస్తూ కథలు రాయాలని సాహితీవేత్త ఎంవీ రాంరెడ్డి పేర్కొన్నారు.రచయిత వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ కథల పోటీ నిర్వహణ కత్తిమీద సాములాంటిదని అన్నారు.సాహితీవేత్త వాడ్రేవు చినవీరభద్రుడు మాట్లాడుతూ...రచన సాహితీ కృషి చేయడం తీరికలేని ప్రభుత్వ ఉద్యోగం చేస్తురాయడం గొప్ప అన్నారు.బాలాజీ వారిజ దంపతుల కృషి బావుందని అన్నారు.ఫేస్ బుక్ సృష్టికర్త పరిచయాలు ఎక్కువ అవుతున్నాయి కానీ స్నేహాలు లేవని వాపోయారని వీరభద్రుడు పేర్కొన్నారు.మనం భావో ద్వేగాలను ఎక్కడా నిల్చుని పంచుకోలేక పోతున్నామని అన్నారు.ప్రపంచ సాహిత్యం నేడు మనకు అందుబాటులో ఉందని అన్నారు.ప్రజలు సినిమాలనుండి ఏమీ కోరడం లేదని కానీ ప్రజలు తొక్కిసలాడుతూ సినిమాలకు పోతున్నామని అన్నారు.పబ్లిషర్ ఉండ కూడదని పాఠకుడు కన్పించకూడదని సత్యం మాత్రమే రాయాలని రచయిత పై ఎలాంటి ప్రభావం వుండకూడదని సూచించారు.రాజా రామ్మోహన్ సభకు అధ్యక్షత వహించారు.తాడి ప్రకాష్ పాల్గొన్నారు.జొన్నవిత్తుల సూర్య ప్రకాష్ రావు పాల్గొన్నారు.ఈ సభలో 3 పుస్తకాలను ఆవిష్కరించారు కార్యదర్శి మలిశెట్టి శ్యాంప్రసాద్ ఈ వేడుకను సమన్వయం చేశారు.

# కెపిహెచ్‌బి కాలనీలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేపిహెచ్బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జేఎన్టియు సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నందమూరి సుహాసిని విచ్చేసి హాజరై నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమ్యా గ్రౌండ్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల ఉమ, జాస్తి రమాదేవి, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, శివ చౌదరి, మణికంఠ వర్మ, రామకృష్ణ, మదన్మోహన్, కంచర్ల శ్రీను, అమ్మా ప్రసాద్, గద్దే సురేష్, రేఖ, ఉప్పు రాము, బత్తుల వేణు, పవన్ మార్ని, రామకృష్ణ పొట్లూరి, కొర్రపాటి కిషోర్, మణిదీప్, నవీన్, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కొరుప్రోలు హరనాధ్‌కి డాక్టరేట్



రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : 1970 నుంచి ఈనాటివరకు తెలుగు సాహిత్య రంగంలో అత్యంత కృషి సలిపిన కొరుప్రోలు హరనాధ్ కి డాక్టరేట్ ను లెజండ్రి పీస్ అవార్డ్స్ కౌన్సిల్ (డైనమిక్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్) న్యూఢిల్లీ వారు ఇవ్వటం జరిగింది. సాహిత్య రంగంలో దాదాపు ఎనిమిది తెలుగు సంపుటులను మరియు రెండు ఆంగ్ల సంపుటాలను ప్రచురించి ఈ మధ్యనే శ్రీమతి సురభివాణీదేవిగారి చేతుల మీదుగా ఆయన "కోరుప్రోలు హరనాధ్ సమగ్ర కవిత్వం" సంకలనం కూడా ఆవిష్కరించటం జరిగింది. ఈ విషయంలో తెలుగు సాహితీ ప్రియులందరూ సంతోషించ తగ్గ విషయం. ఆయన సంపుటాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన "మొంబత్తి", "రహదారి" కవితా సంపుటాలు ఎంతగానో ఆదరణ పొందాయి.

# వెంకటేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం

## పౌష్టికాహారం తీసుకుందాం - ఆరోగ్యంగా ఉందాం

## ప్రగ్మా, లాలిత్యం ఆసుపత్రుల చైర్మన్ డా. వంశీమోహన్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ప్రగ్మా, లాలిత్యం హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు బి.పి, షుగర్, గుండె పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాలనీల వాసులు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్న ఈ వైద్య శిబిరాన్ని పురస్కరించుకొని ప్రగ్మా, లాలిత్యం ఆసుపత్రుల చైర్మన్ డాక్టర్ వంశీమోహన్ మాట్లాడుతూ పేదలకు, మురికివాడల్లో నివసించే వారికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యం తో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో దాదాపు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ క్రాంతి టీమ్, జి.యం జి.కె బాలరాజ్, క్యాంప్ కో ఆర్డినేటర్ బి. మహేష్‌గౌడ్, ఆంజనేయులు, నక్క మహేష్, రామాచారి, బొమ్మరాజు శ్రీనివాస్, బిక్షపతిగౌడ్, జి.కె. రాజు, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూములను గౌర్రెల కాపరులకు కేటాయించాలి

- గొర్రెల కాపరులకు 5 వేల పింఛన్ ఇవ్వాలి
- గొర్రెల షెడ్ నిర్మాణానికి ప్రభుత్వం నూతన పాలసీని తీసుకురావాలి
- రాజ్యాధికారం కోసం గొల్ల, కురుమలు సంఘటితం కావాలి
- బి.సి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ఫారెస్ట్ భూములను గొర్రెల కాపరులకు కెటాయించాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. నగరంలో ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జె.ఎ.సి సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అజయ్ కుమార్‌యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, బిసి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బక్కన్న యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కోళ్ల ఫారాల లాగా గొర్రెల షెడ్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. 50 సంవత్సరాల వయస్సు నిండిన గొర్రెల కాపరులకు నెలకు 5వేల రూపాయలు ఫించన్ అందజేసే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు. గొల్ల, కురుమలకు సంబంధించిన సహకార సంఘం ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గొల్ల, కురుమలను అన్ని పార్టీలు ఓటుబ్యాంకుగానే వాడుకుంటున్నాయని, వారి సంక్షేమానికి ఏ ప్రభుత్వం పాటు పడకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర మంత్ర వర్గంలో గొల్ల, కురుమలకు చోటు కల్పించాలన్నారు. గ్రామాలలో పోరంబోకు, గైరాన్ భూములలో గొర్రెల పెంపకం కోసం గతంలో ప్రభుత్వాలు తెచ్చిన జ.వోను నిర్వీర్యం చేస్తుందన్నారు.




విజయ డైరీ పాలకవర్గంలో యాదవులకు 90 శాతం పదవులు అప్పగించాలని కోరారు. గొల్ల, కురుమలు విద్య, రాజకీయ, ఆర్థిక ఎదిగేందుకు తగిన ప్రోత్సాహం అందించాలని అజయ్‌కుమార్‌యాదవ్ తెలిపారు. రాజ్యాధికారం గొల్ల, కురుమలు సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సుధాకర్‌యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, వాసు యాదవ్, గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆదివారం రోజున నామాలగుండులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా సీతాఫలమండిలోని అమన్ వేదిక, రెయిన్‌బో అనాథ పిల్లల ఆశ్రమంలో 100 మంది పిల్లలతో కేక్ కట్ చేసి పిల్లలందరికీ పంచి పెట్టారు. తదనంతరం వారందరికీ ఘనంగా ప్రత్యేక భోజనాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, గరిగే ప్రవీణ్, వెంకటస్వామి, టెంట్ హౌస్ శంకర్, నరేంద్ర, రాహుల్, సీనియర్ నాయకురాళ్లు శశిరేఖ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఫౌండర్ గుర్రం పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మధురా నగర్ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 23న నిర్వహించే అమ్మవారి కళ్యాణోత్సవంలో పాల్గొనాల్సిందిగా కోతులూ ఆలయ చైర్మన్ గుర్రం పవన్ గౌడ్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆహ్వాన పత్రిక అందజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి, ఆలయ సభ్యులు, ఢిల్లీ బాలిరెడ్డి, సంఘం జగదీశ్వర్, అజీజ్, అశోక్‌లు పాల్గొన్నారు.



# వారాసిగూడాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆదివారం రోజున వారాసిగూడ చౌరస్తాలో తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు నాయకురాళ్లకు తినిపించిన అనంతరం పళ్ళు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, వెంకటస్వామి, నరేంద్ర, పిట్ల శంకర్ ముదిరాజ్, రవి, చందర్ ముదదిరాజ్, పుప్పాల విజయ్‌కుమార్, రాహుల్, సీనియర్ నాయకురాలు శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పార్క్, సంక్షేమ సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పార్క్ అభివృద్ధితో పాటు, కాలనీ సంక్షేమ సంఘం భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, ప్రధాన కార్యదర్శి చైతన్యరెడ్డి, జాయింట్ సెక్రటరీ గంగాధర్, బసయ్య, శ్రీ కాంత్ నాయక్, నాగేందర్, గాయత్రిప్ర సాద్, సిద్ధయ్యన్ స్వామి, వహీద్, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షులు రామకోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచమవేద 23వ వార్షికోత్సవం




రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :పంచమవేద నాట్య నిలయం 23 వ వార్షికోత్సవం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది.గురు ఆర్. కనక దుర్గ ఫౌండర్ డైరెక్టర్ ఆధ్వర్యం లో ఈ వేడుక జరిగింది.వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ను ఈ సందర్భంగా గురు కనక దుర్గ కు రికార్డ్స్ అధినేత బింగి నరేందర్ గౌడ్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందించారు.108రామ నామాలను 108మంది బాలల చే ప్రదర్శించారు. దీనికే రికార్డ్స్ వచ్చింది నాట్య నిలయం బాలలు ప్రదర్శించిన నాట్యాంశాలు సమ్మోహన పరిచాయి.రామదాసు కీర్తనలు శివపంచాక్షరీ ఇదిగో భద్రాద్రి అదిగో చూడండి బ్రహ్మాంజలి...నాట్యాంశాలను ప్రదర్శించారు.

# కామ్రేడ్ ఎల్‌డి ప్రసాద్ సేవలు మరువలేనివి : ఎస్ వీరయ్య



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శనివారం సాయంత్రం అనారోగ్యంతో పెన్షనర్ల సంఘం నాయకులు ఎల్.డి. ప్రసాద్ మరణించారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య సిపిఎం కండువా కప్పి నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ సభ్యులు, హైదర్ నగర్ శాఖ కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ఎల్.డీ. ప్రసాద్ అకాల మరణం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని , వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ హెచ్ఎంటి లో పనిచేస్తున్న సందర్భంగా కార్మికోద్యమంలో చురుకుగా పనిచేశారని, పదవి విరమణ అనంతరం పెన్షనర్ల సమస్యలపై అలుపెరగని పోరాటం చివరి క్షణం వరకు చేశారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా, లౌకికవాదం పై, ఫెడరలిజం పై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో ఎల్ డి ప్రసాద్ చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఎల్ డి ప్రసాద్ కోరుకున్న సమ సమాజ స్థాపనకు ఆయన స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డిజి నరసింహారావు మాట్లాడుతూ చివరి వరకు తను నమ్మిన ఆశయాల సాధన కోసం పని చేశారని, అదే స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం నిలబడడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు.సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ చివరి శ్వాస వరకు ప్రజా సేవకు అంకితమై పనిచేశారని కొనియాడారు. హెచ్ఎంటిలో కార్మిక ఉద్యమంలోనూ అనంతరం పెన్షనర్ల సమస్యలపై పోరాడాలని తెలిపారు పెళ్లి ప్రసాదు అంకితభావంతో విలువలతో పని చేశారని చివరికి తన మరణం అనంతరం అంత్యక్రియలు పార్టీ పద్ధతుల్లో జరపాలని కోరుకున్నారని వారి కోరిక మేరకు కుటుంబ సభ్యులు కూడా అంగీకరించటం అభినందనీయమని అన్నారు. ఎల్ డి ప్రసాద్ నేత్రదానం చేయడం ఆదర్శప్రాయం అన్నారు. ఎల్ డి ప్రసాద్ తన ఇంటిని పార్టీ పెన్షనర్ల సంఘం కార్యకలాపాలకు కేంద్రంగా వినియోగించారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.పెన్షనర్ల సంఘం అఖిలభారత కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పెన్షన్ల సంఘాన్ని స్థాపించడంలోనూ అభివృద్ధి పరచటంలోను ప్రసాదు కృషి మరువలేనిదని అన్నారు. సంఘాన్ని కార్యకలాపాల్లోనూ, ఆర్థికంగాను పటిష్టంగా నడిపారని తెలిపారు. పెన్షనర్ల సంఘానికి వారు లేని లోటు తీరలేనిదని తెలిపారు. కార్పొరేషన్ల ఉద్యమ నాయకుడు జనార్ధన్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆర్.వరప్రసాద్ , సిపిఎం కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, పెన్షనర్ల సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## గౌతంనగర్ డివిజన్‌లో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకను ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతంనగర్ డివిజన్‌లో టీడీపీ నాయకులు ఆనందోత్సా హాల నడుమ ఘనంగా జరుపుకున్నారు.
టీడీపీ గౌతంనగర్ డివిజన్ అధ్యక్షులు పితా ని సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బత్తిని నరసింహగౌడ్, పలకల ప్రణయ్ చంద్ర, ధనుంజయ్, అనుషా, రాధిక, సాయిబాబు తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. 'హ్యాపీ బర్త్ డే చంద్రబాబు నాయు డు' గారూ అంటూ తెలుగు తమ్ముళ్ళు ఆయ నకు హార్దిక జన్మదిన శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. చంద్రబాబునాయుడు సేవాతత్పరత,ఆలోచనలు, విజనరీ, నాయకత్వం ఆదర్శనీయమని కొనియాడారు. చంద్రబాబు నాయు డు నిండునూరేళ్ళు సంతోషంగా ఉంటూ, తెలుగు ప్రజలకు మరిన్ని సేవలందించే శక్తి సామర్థ్యాలను ఆ దైవం ఆయనకు ప్రసాదిం చాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన పనుల నేడు కనిపిస్తున్నాయి..

## చలో వరంగల్ పోస్టర్ ని ఆవిష్కరించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు కనిపిస్తున్నాయని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఈనెల 27న వరంగల్లో జరిగే రజతోత్సవ సభ సన్నాహక సమావేశం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోజాదేవి మాట్లాడుతూ 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ గొప్పతనాన్ని 10 ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలియజేయాలని చెప్పారు. ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీని అభిమానించే ప్రతి ఒకరు ముందుకు రావాలని, సభకు భారీగా తరలి రావాలని కోరారు. వరంగల్లో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా చలో వరంగల్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



గోట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీష్, బొబ్బిలి రమణారెడ్డి, మధు, ప్రవీణ్, రవీందర్, జై, రాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్,ప్రభాకర్, జగదీష్,అంజి,బాబురావు, సాయి, రవి, రమేష్, నరేష్, వాసు, కృష్ణ, సత్యనారాయణ, కొండల్ రావు, సోమయ్య, బాబు, ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కుమార్,రామచందర్, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనీత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన మహనీయుడు అఫ్జల్ అలీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :డిఫరెంట్లి ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం అఫ్జల్ అలీ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ.. అఫ్జల్ అలీ 1953 లో జన్మించి 22 మార్చి 2025న పరమపదించినట్లు తెలిపారు. ఆయన దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా బైకులు, కార్లను ఆల్టరేషన్ చేసి వారిలో స్వేచ్ఛను ,ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఆయన సేవలను కీర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలు, కేంద్ర ప్రభుత్వ నామినేషన్లు మరియు అనేక వార్త కథనాలు వెలువడ్డాయన్నారు. డిఫరెంట్ల ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు ముక్కు నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హబీబ్ మియా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరబోయిన లక్ష్మయ్యలతో పాటు బొల్లం మహేందర్, సుబ్ర న్మాణ్యం, క్రిష్ణకుమార్, మొహమ్మద్ అమీనుద్దిన్ తాజా ముల్ పాల్గొన్నారు. వారి జీవితం సమాజం పట్ల చూపిన త్యాగనిరతిని, సేవాగుణాన్ని వారి మనసులోని వెలుగు మార్గాలను కొనియాడుతూ వారి సేవలు దివ్యాంగులకు భవిష్యత్లో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వారి కుటుంబ సభ్యులు సతీమణి సయ్యద్ ముజఫర్ సుల్తానా, కుమారుడు వాజిద్ అలీ, వారి కూతుళ్ళు సానియా అఫ్జల్, సనా అఫ్జల్, సోదరులు జరీనా బేగం, జాందార్ అలీ, మరియు జబీర్ అలీలు వారి కుటుంబ సభ్యులు పాల్గొని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారి ఆత్మ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ, సానుభూతిని తెలియ చేశారు. వారి కుమారుడు ఈ సందర్భముగా అఫ్జల్ అలీ గారి సేవలను మా కుటుంబ సభ్యుల సహకారంతో కొనసాగిస్తానని హామి ఇచ్చారు.

# ప్రజల పార్టీగా భారతీయ జవాన్ కిసాన్ పార్టీని నడుపుతాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :నియంతృత్వానికి దూరంగా, ప్రజల ఎజెండానే పార్టీ సిద్ధాంతాలుగా ముందుకు నడుపుతామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గండే సురేంద్రనాథ్ అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన సురేంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ముఖ్య నేతలు, జిల్లా నేతల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నారాయణ ప్రభాకర్ అంకుష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేయాలన్నారు. సైనికులు రైతుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి బిజెకెపి కట్టుబడి ఉన్నదని అన్నారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో జాతీయ పార్టీగా అవతరించి సుస్థిర పాలన లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ సమన్వయ కర్త సుదర్జీ మోహన రావు , జాతీయ ఉపన్యాసకులు జగ్ బీర్ సింఘ్, విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు టి రమేష్ , బొల్లి ఆధామ్ రాజ్ , కొండ్రు అజయ్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ పి సత్య ప్రసాద్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోండ్రు రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ప్రశాంత్, ఉపాధ్యక్షులు డి నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు ఆర్ రజిత, ఆర్ సునీత, శివప్రసాద్ గౌడ్, స్టేట్ కమిటీ మెంబర్స్. ఎం రాజయ్య. పి నిరంజన్ రెడ్డి ఎం మాధవరెడ్డి జి హనుమంతరావు. కే హనుమంతరావు. ప్రేమ్ సింగ్ రాథోడ్ టి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జీరా క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మానవసేవే మాధవసేవగా భావించి సామాజిక బాధ్యతతో పేద, మధ్యతరగతి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో జీరా క్లబ్ పనిచేస్తున్నట్లు అధ్యక్షుడు గౌరీ శంకర్ తెలిపారు. ఆదివారం కవాడీ గుడాలో కిమ్స్ సన్ షైన్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిరా క్లబ్బు క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ.. 1937 వ సంవత్సరంలో ప్రారంభమైన జీరా క్లబ్ సమక్షంలో ఇప్పటివరకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఆదివారం నాటి శిబిరంలో దాదాపు 300 మందికి ఉచితంగా బిపి, షుగర్, కంటి వైద్యం తో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సేవ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. జీరా క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా పేద మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో జీరా క్లబ్ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్బు ఉపాధ్యక్షుడు టి. ప్రమోద్ రెడ్డి, సెక్రటరీ కె.శ్రీధర్ రావు, ట్రెజరర్ బి.మురళీధర్, మెంబర్స్ వినోద్ కుమార్, కమల్ కిషోర్ అగర్వాల్, మహమ్మద్ షరీఫ్, పి.జగన్నాథం, శంకర్ గాజుల, శ్రీరంగ్ ఓజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుక

## - తిరువణ్ణామలైలో ప్రత్యేక పూజలు చేసిన తెలుగు యువత నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా, తెలుగు యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. పోగాకు జైరాం చందర్ ఆధ్వర్యంలో తమిళ నాడులోని తిరువణ్ణామలైలోని అరుణా చలే శ్వరుని ఆలయంలో ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం, చంద్రబాబు గారు దీర్ఘాయుష్కుడిగా, సంపూ ర్ణ ఆరోగ్యంతో తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ 'గిరిప్రదక్షిణ' చేశారు. ఈ సందర్భంగా డా. పోగాకు జైరాం చందర్ మాట్లాడుతూ, "చంద్రబాబు నాయుడు గారు ఒక విజనరీ నాయకుడు. ఆర్థిక అభివృద్ధికి, సాంకేతిక పురోగతికి ఆయన వేసిన పునాదులు భారత దేశం గర్వించేలా చేసాయన్నారు. గ్రామీణా భివృద్ధి నుంచి ఐటీ విప్లవం వరకు ఆయన చూపిన నాయకత్వం అపూర్వమన్నారు. యువతకు ప్రేరణ, భవిష్యత్తుకు దిక్సూచి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్, దాసరి అవినాష్ రెడ్డి, యలమంచిలి సాయి శివకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నా రు.

# వైభవంగా ముగిసిన వారాహీ ప్రత్యంగిరా ఆలయ బ్రహ్మోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత వారాహి ప్రత్యంగిరా సహిత షిరిడి సాయిబాబా మందిర వార్షిక బ్రహ్మోత్సవం ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అన్నాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమా లు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు.ఆలయ బ్రహ్మోత్సవానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారు మహిమాన్విత యోగి అని, నడిచే దైవం అన్నారు. ఆయన ఆశీస్సు లతో ఈ దేవాలయం చాలా మార్పులు చేసు కొని, మందిరానికి ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి వారాహి ప్రత్యంగిరా హోమాలు చేసుకోవడం మన మల్కాజిగిరి ప్రాంత వాసుల అదృష్టమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, పీఠ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ వారికి అమ్మవారి ప్రసా దం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు లక్ష్మణ్ రావు, రాములు, శ్రీకాంత్, శ్రీనివాస్ హనుమంతరావు, సతీష్ తదిత రులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు

- మున్సిపల్ కార్మికులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ
- సంబురాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు
- కాలనీల వాసులకు మిఠాయిల పంపిణీ
- త్వరలో టిడిపికి తెలంగాణలో పూర్వ వైభవం : గద్దె విజయ్‌నేత




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగుదేశ పార్టీ జాతీయ అధ్యక్షులు, అభివృద్ధి ప్రధాత విజన్ 2047 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశాభివృద్ధికి మరింత కృషి చేయా ల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ మల్కాజ్ గిరి అడ్‌హాక్ కమిటి సభ్యుడు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ ఫేస్ – 1 వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్యాక్ సైడ్ గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవినేని చక్రవర్తి మున్సిపల్ కార్మికులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం ఈ దేశానికి ఎంతో అవసరమ న్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, కషప్, సాగర్ , కార్పెంటర్ శ్రీను, శ్రీనివాస్‌నేత, సాయి, రాజేష్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాల్యూ గోల్డ్ బ్రాంచి ప్రారంభం

## ఈ ఏడాది చివరివరకు 15 బ్రాంచీలకు విస్తరణ,



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరానికి చెందిన 1901 సంవత్సరంలో ప్రారంభమైన కాప్స్ గోల్డ్ కి చెందిన వాల్యూ గోల్డ్ ఆదివారం పుప్పాలగూడ, మణికొండలో తమ 6వ శాఖను ప్రారంభించింది. తమ ఏడవ శాఖను ఏ.ఎస్.రావునగర్ లో ఈనెల 23న వాల్యూగోల్డ్ ప్రారంభించనుంది. మరో 3,4 బ్రాంచ్లు రాబోయే కొద్ది నెలల్లో ప్రారంభంకానున్నాయి. తమ విలువైన కస్టమర్లకు అత్యుత్తమ సేవలను అందించడం లక్ష్యంగా పనిచేస్తుంది. ఉన్నత విద్య, వ్యాపారం ఆరోగ్య అవసరాల కొరకు బంగారం ఒక అద్భుతమైన ఆస్థి, బంగారాన్ని అవసరానికి సరియైన ధరలో అమ్ముకోవడానికి వాల్యూ గోల్డ్ మంచి వేదిక, వాల్యూ గోల్డ్ లో బంగారం మార్పిడి ప్రక్రియ అనేది ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా జరుగుతుంది, కస్టమర్ తమ బంగారాన్ని తీసుకువచ్చి స్వచ్ఛత కోసం పరీక్షించిన తర్వాత వారి ఖాతాలోకి తక్షణమే నగదు బదిలీని చేస్తారు. అదే రీతిలో తాకట్టు పెట్టిన బంగారం కు సంబంధించి పత్రాలను పరీక్ష చేసి, భౌతికంగా ధృవీకరించిన తర్వాత తాకట్టు పెట్టిన బంగారం తక్షణమే విడుదల చేస్తారు. అనంతరం మార్కెట్ విలువ ప్రకారం మొత్తం నగదు మొత్తం బదిలీ చేయబడుతుంది. ఈ సందర్భంగా వాల్యూ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ చందా మాట్లాడుతూ మణికొండ వాల్యూ గోల్డ్ యొక్క 6వ శాఖను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ఎ.ఎస్. రావు నగర్లో 7వ శాఖతో ఈ విస్తరణ మా కస్టమర్లు మాపై ఉంచిన నమ్మకాన్ని బంగారం అమ్మకం, బంగారు రుణ విడుదల సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం తో పాటుగా పారదర్శకంగా , ప్రతిఫలదాయకంగా మార్చాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

## హనుమాన్ టెక్డిలో

# పట్టుబడ్డ హవాలా మని




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హనుమాన్ టేక్డి ప్రాంతంలో సుల్తాన్ బజార్ పోలీస్ అధికారులు రూ. 4.5 లక్షల హవాలా డబ్బును శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో పట్టుకున్నారు. కేసు వివరాల్లోకి వెళితే... అదే రోజు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో స్టేషన్ కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి హవాలా డబ్బు హనుమాన్ టెక్డి ప్రాంతంలో తరలి వెళ్తున్నట్టు సమాచారం అందించాడు. దీంతో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చారి కానిస్టేబుల్స్ మచ్చ గిరి, శ్రీనివాసులతో కలిసి ఆ ప్రాంతంలో వెహికల్ చెకింగ్ చేపట్టాడు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు రెండు వాహనాలపై అనుమానాస్దస్పద రీతిలో వస్తుండడానికి గుర్తించారు. అధికారులు వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించగా పారిపోయేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద ఉన్న నల్ల రంగు ప్లాస్టిక్ సంచిని పరిశీలించారు. అందులో ఆధారాలు లేని రూ. 4.5 లక్షల డబ్బుని గుర్తించారు. వెంటనే నిందితులు ఇద్దరు పటేల్ లాలా బాయ్ (44) ఎండి సమి (31)లను స్టేషన్ కు తరలించి వివరాలు రాబట్టారు. తమ యజమాని హనుమాన్ టెక్డి ప్రాంతంలో తన మిత్రునికి ఇవ్వాలని పురమాయించాడని తెలిపారు. వెంటనే వారిని అరెస్టు చేసి రెండు వాహనాలు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. దొరికిన సొమ్మును ఇన్కమ్ టాక్స్ అధికారులకు ఇన్స్పెక్టర్ అప్పజెప్పారు.

# ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్‌కు నా పేరు తొలగించడం అన్యాయం : మాజీ క్రికెటర్ అజారుద్దీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును తొలగించడంపై ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్, క్రికెటర్ అజారుద్దీన్ అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ నుంచి తొలగించాలంటూ అంబుడ్స్‌మెన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించిన నేపథ్యంలో అజారుద్దీన్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదేళ్ళ పాటు ఇండియన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా, 19 ఏళ్ళు క్రికెటర్‌గా దేశ క్రికెట్ జట్టుకు సేవలందించానని అలాంటి తన పేరుపై ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ స్టాండ్‌గా పేరు పెట్టుకున్నారని దానిపై కొంత మంది కావాలని రాజకీయం చేసి లార్డ్స్ క్రికెట్ క్లబ్‌తో కోర్టుల్లో పిటిషర్షీ వేయించారని అన్నారు. తనపై వచ్చిన పలు ఆరోపణలను గతంలోనే కోర్టు కొట్టేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక హైదరాబాదీగా దేశం గర్వించే స్థాయిలో తాను ఎదిగానని కొంత మంది కుట్రలు పన్నుతూ చేస్తున్న కుట్రలకు తాను న్యాయపరంగా సమాధానం చెప్తానిన అన్నారు. దేశ న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని ఈ వ్యవహారంపై పై కోర్టులకు తాను వెళ్తానని అన్నారు. నా జీవితాన్ని క్రికెట్ కోసం అంకితం చేశానని ఎంతో కష్టపడ్డానని అన్నారు. ఉదయం నుంచి తనకు వేలాదిగా తన అభిమానులు, శ్రేయోభిలాషులు ఫోన్లు చేస్తున్నారని నార్త్ స్టాండ్స్‌కు తన పేరును తొలగించడాన్ని వారు ఖండిస్తున్నారని అన్నారు. ఆనాడు క్రికెట్ అభిమానుల కోరిక మేరకే తన పేరును స్టాండ్స్‌కు పెట్టారని అన్నారు. హెచ్‌సీఏలో సైతం ఎన్నో విభేదాలు ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో కూడా టిక్కెట్ల వ్యవహారంపై జరుగుతున్న పరిస్థితి ప్రతి ఒక్కరికి తెలుస్తుందని అన్నారు. తాను హెచ్‌సీయూ నుంచి లీగ్ మ్యాచ్‌లు సైతం జరగడం లేదని అది ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు.

అజారుద్దీన్ పేరు తొలగింపుపై అభిమానుల ఆందోళన..

క్రికెటర్ అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్ నుంచి తొలగించాలంటూ అంబుడ్స్‌మెన్ కోర్టు ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో అజారుద్దీన్ అభిమానులు బంజారాహిల్స్‌లో ధర్నా చేశారు. అజారుద్దీన్‌ను కావాలంనే కొంత మంది రాజకీయ కక్షలతో వేధిస్తున్నారని ఇలాగే కొనసాగితే హెచ్‌సీఏ ముందు తాము ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో తల్లి కూతురుకి చోటు

## సెంట్రల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ తేజస్వి సరికొత్త రికార్డు




ఎల్బీనగర్, మేజర్ న్యూస్: ప్రతిభను గుర్తించడంలో ఉన్నతమైన శిఖరంలాటి స్థానం గిన్నిస్ వరల్డ్ రికార్డ్. మరి అటువంటి వరల్డ్ రికార్డు లోకి పేరు దక్కించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదని అందరికీ తెలిసిందే. మరి ఒకేసారి తల్లి కూతుర్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు లోకి ఎక్కడం చాలా అరుదుగా చూస్తుంటాం. వివరాల్లోకి వెళితే కోటి రీజినల్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ లో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న సిరియాల తేజస్వి, తన కూతురు బి .జోయానా ఇవాంజెలిన్ మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ బడంపేట్ లో రెండవ తరగతి చదువుతోంది. అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసి చూపించారు ఈ తల్లి కూతుర్లు. మొదటి నుండి సంగీతంపై మక్కువను పెంచుకున్న తేజస్వి ఖాళీ సమయంలో కీబోర్డుపై స్వరాల ప్లే గిటారు ప్లే చేస్తూ తన మెదడుకు పదును పెట్టడంతో ఆ ప్రభావం కాస్త ఆమె కూతురుపై పడిందని చెప్పుకోవచ్చు. ఇద్దరు కూడా కీబోర్డుపై స్వరాల ప్లే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నారు. విజయవాడ హలేలుయ మ్యూజికల్ స్కూల్ ఆధ్వర్యంలో ఒక గంట నిడివి సమయంలో దాదాపు 1046 మంది ఒకే సమయంలో ఇన్‌స్టాగ్రామ్ లోని సంగీతంలో ఎలక్ట్రానిక్ పియానో (కీబోర్డు) ద్వారా కొన్ని పాటలు ప్లే చేయడం జరిగింది. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ వారి లిస్టులో ఈ కార్యక్రమం నమోదయింది. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఎడ్యుకేటర్ మిస్టర్ రిచర్డ్ స్టండింగ్ 1046 మంది విద్యార్థులను విజేతలకు ప్రకటించాడు. ఈ మేరకు ఏప్రిల్ 14న హైదరాబాద్ హలేలుయ మ్యూజికల్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ బ్యాంక్ మేనేజర్ తేజస్వి తన కూతురుతో గిన్నిస్ బుక్ రికార్డు అందుకోవడం విశేషం. అనంతరం మేనేజర్ తేజస్వి మాట్లాడుతూ తన కూతురుతో పోటీపడి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ రెండవ తరగతి చదవడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ గా గతంలో విధులు నిర్వర్తించిన సిరియాల తేజస్వి అక్కడి మండల ప్రజల మన్ననలు పొందారు. రికార్డు సాధించడంతో మర్రిగూడెం మండలంలో సైతం ఆమెకు శుభాకాంక్షలు వెలువిరిశాయి. అతి చిన్న వయసులో జోయాన అవార్డు సాధించడం పట్ల తల్లిగా తేజస్వికి ఆనందానికి అవధులు లేవంటే నమ్మడం అతిశయోక్తి కాదు. తల్లి కూతుర్లు అవార్డు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# సేవా కార్యక్రమానికి ప్రతీక గావ్ ఛలో- బస్తి ఛలో



హైదరాబాద్, మేజర్ న్యూస్: గావ్ ఛలో- బస్తి ఛలో కార్యక్రమం సేవా కార్యక్రమానికి ప్రతికగా నిలిచింది. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల నేపథ్యంలో, బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధకృాష్ణ గావ్ చలో బస్తి చలో మాదాపూర్ ఇంచార్జి సెంట్రల్ ఫిల్మ్, సెన్సార్ బోర్డు మెంబర్, రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్, బిజెపి సెక్రటరీ చెన్నమనేని స్రవంతి నేతృాఎత్వంలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం మాదాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాతృా ఎశ్రీనగర్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృాఎష్ణ గావ్ చలో-బస్తి చలో మాదాపూర్ ఇంచార్జి సెంట్రల్ ఫిల్మ్, సెన్సార్ బోర్డు మెంబర్, రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్, బిజెపి సెక్రటరీ స్రవంతి హాజరయ్యారు. గావ్ చలో బస్తి చలో కార్యక్రమం ద్వారా బస్తి సమస్య లు పరిష్కార మే లక్ష్యంగా స్థానికు లను మమేకం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తామని కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ గావ్ చలో బస్తి చలో ఇంచార్జి స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా గుడి శుభ్రం చేయడం, చెరువు సందర్శించి సమస్యలు తెలుసుకోవడం. బూత్ అధ్యక్షుల ఇంటి వద్ద పార్టీ జెండా కట్టడం, సీనియర్ నాయకులకు సన్మానం బూత్ అధ్యక్షులతో సమావేశ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి స్వామి, ఆనంద్, పట్టాభి బీజేవైఎమ్ నాయకులు శివ,శ్రవణ్, మంజు, మరియు స్థానిక నాయకులు రంజిత్, మహేష్ రవ్వ, శ్రీనివాసరెడ్డి, అల్లాడి ప్రవీణ్, మధుకర్ రెడ్డి, బాల, అరవింద్ రెడ్డి, సత్యనారాయణ,ప్రభాకర్, ప్రకాష్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ వాసులు, బస్తీ వాసులు పలువురు హాజరు అయ్యారు.



## నాలుగున్నర లక్షల హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా ద్విచక్రవాహనంమీద హవాలా డబ్బులను రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకుని వారివద్దనుంచి నాలుగున్నర లక్షల హవాలా డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసాచారి తెలిపారు. హనుమాన్ టెక్డీవద్ద తమ పోలీసులు వాహనాలను తనిఖీచేస్తుండగా, ఇద్దరు ద్విచక్రవాహనదారులు హవాలా డబ్బులను తరలిస్తున్నట్లు తమకు సమాచారం లభించడంతో, తమ పోలీసులువలపన్ని,ఈ రెండు ద్విచక్రవాహనాలను తనిఖీ చేయగా, ఓ నల్లని కవర్‌లో నాలుగున్నర లక్షల హవాలా డబ్బులు కనిపించడంతో,వాహనాదారులు తమ తప్పును పోలీసులముందు ఒప్పుకోవడంతో, సుల్తాన్‌బజార్ పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని,వారిద్దరిని అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహనరావు ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ లేబర్ అడ్డ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కెక్ కట్ చేశారు. మెట్రో పిల్లర్ కి కట్టిన 24 అడుగుల చంద్రబాబు కటౌట్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది . వీరమాచినేని రత్నాకర్ రావు, ఎస్టీ సెల్ గోపి, టీడీపీ సీనియర్ నాయకులు మహానంది, అమ్మ ప్రాపర్టీ శ్రీను, కృాఎష్ణ, రాజు నాయక్, రావు, ప్రమీల, జాన్సీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ధార్మిక సలహాదారులు ఆర్ గోవిందు హరి నీ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్, జి.రామన్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఇటీవల ప్రభుత్వం ద్వారా నియమితులైన ధార్మిక సలహాదారు లు తమకు అత్యంత ప్రముఖులని అన్నారు. ధార్మిక విషయాలలో ఇటీవల సంభవిస్తున్న గందరగోళాలకు చెక్ పెట్టే శక్తి ఉన్న మహా పండితో పాసకులని వారు కొనియాడారు. ఆదివారం మాజీ టీటీడీ లోకల్ బోర్డు మెంబర్ రవి భీస్వా తో సహా ఆయనను కలిసి ధార్మిక విషయాలలో సూచనలు, సలహాలను దంపతులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ ,శేఖర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వాస్తుపూజ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా వాస్తుపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ సెనగల ధనరాజ్ యాదవ్,ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన ముఖద్వారాలకు పూజను నిర్వహించి ప్రధాన ద్వారాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ మధురా నగర్ కాలనీలో సమీప ప్రాంతాల్లో ఎక్కడలేని విదంగా అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ సభ్యులను, కాలనీ వాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హేమంత్ రావు, విష్ణువర్ధన్ రావు, లింగయ్య, రాంబాబు, మద్దయ్య, హన్మంత్ రావు, రమేష్, కమల్ కుమార్, ఎస్ శ్రీనివాస్, నవీన్, రామ్ ప్రసాద్, అప్పుల రాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.